# కథానిక

1. 'కథ్' అనే ధాతువుకు అర్థం?

జ. సంభాషించు, చెప్పుట

2. కథానిక లక్షణాలు కలిగిన ప్రాచీన గ్రంథం?

జ. అగ్ని పురాణం

3. ఆంగ్లంలో 'షార్ట్ స్టోరీ' అనే పదానికి సమానార్థక పదం?

జ. కథానిక

4. కథానిక ప్రధాన లక్షణాలు?

జ. సంక్షిప్తత, ఏకాగ్రత, సమగ్రత, నిర్భరత

5. ఓ రకమైన ఎత్తుగడ, నడక తీరు, పరిమిత పాత్రలు, ముగింపు ఉన్న ప్రక్రియ?

జ. కథానిక

6. కథానిక అన్న మాటను మొట్టమొదటిసారిగా ప్రయోగించిందెవరు?

జ. ఇంద్రగంటి హనుమచ్ఛాస్త్రి

7. 'కథానిక-స్వరూప-స్వభావాలు' అనే పరిశోధక గ్రంథాన్ని రచించిందెవరు?

జ. పోరంకి దక్షిణామూర్తి

8. తెలుగు మొదటి కథానిక?

జ. దిద్దుబాటు

9. దిద్దుబాటు కథానిక రచయిత?

జ. గురజాడ అప్పారావు

10. దిద్దుబాటు ఏ పత్రికలో, ఎప్పుడు ప్రచురించారు?

జ. ఆంధ్రభారతిలో 1910, ఫిబ్రవరి

11. 'మీ పేరేమిటి?' కథానికకు గురజాడ పెట్టిన పూర్తి పేరు?

జ. దేవుడు చేసిన మనుషుల్లారా! మనుషులు చేసిన దేవుళ్లారా! మీ పేరేమిటి?

12. గురజాడ అప్పారావు ఇతర రచనలు?

జ.
- మెటిల్డా
- పెద్దమసీదు
- మతము- విమతం
- Stooping to Raise అనే ఆంగ్ల కథ

13. 'Stooping to Raise' అనే కథానికను 'సంస్కర్త హృదయం' అనే పేరుతో అనువదించిందెవరు?

జ. అవసరాల సూర్యారావు

14. మల్లికా గుచ్ఛం కథా సంపుటి ఎవరిది?

జ. మాడపాటి హనుమంతరావు

15. మాక్లీ దుర్గంలో 'కుక్క' కథ రచయిత?

జ. విశ్వనాథ సత్యనారాయణ

16. ముగ్గురు బిచ్చగాళ్లు ఎవరి కథ?

జ. విశ్వనాథ సత్యనారాయణ

17. శ్రీపాద సుబ్రహ్మణ్య శాస్త్రి రచించిన మొదటి కథ?

జ. 'ఇరువుర మొక్క చోటికి పోదము'

18. శ్రీపాద సుబ్రహ్మణ్య శాస్త్రి చివరి కథ?

జ. చలి చీమలు

19. 'ఇలాంటి తువ్వాయి వస్తే' ఎవరి దళిత కథ?

జ. శ్రీపాద సుబ్రహ్మణ్య శాస్రి

20. 'గులాబీ అత్తరు' రచించిందెవరు?

జ. శ్రీపాద సుబ్రహ్మణ్య శాస్రి

21. 'కలుపు మొక్కలు', 'వడ్ల గింజలు', 'అన్నంత పని జరిగింది' ఎవరి కథలు?

జ. శ్రీపాద సుబ్రహ్మణ్య శాస్త్రి

22. కాంతం కథలు రాసిందెవరు?

జ. మునిమాణిక్యం నరసింహారావు

23. మధ్య తరగతి దాంపత్య జీవితం ఎవరి కథల్లో కనిపిస్తుంది?

జ. మునిమాణిక్యం నరసింహారావు

24. స్త్రీ స్వేచ్ఛ కోసం సంచలనాత్మకమైన కథలు రాసిందెవరు?

జ. జి.వి. చలం

25. 'ఓ పువ్వు పూసింది' ఎవరి రచన?

జ. గుడిపాటి వెంకట చలం

SAKSHI

26. 'ధర్మవడ్డీ' ఎవరి కథ?

జ. త్రిపురనేని గోపిచంద్

27. తెలుగు కథకు అంతర్జాతీయ గుర్తింపు తెచ్చిన కథ?

జ. గాలి వాన

28. గాలివాన ఎవరి కథ?

జ. పాలగుమ్మి పద్మరాజు

29. 1952లో అంతర్జాతీయంగా కథానికల పోటీని నిర్వహించిన పత్రిక?

జ. న్యూయార్క్ హెరాల్డ్ ట్రిబ్యూ

30. 'కూలిజనం', 'పడవ ప్రయాణం' ఎవరి రచనలు?

జ. పాలగుమ్మి పద్మరాజు

31. చాసో కథల సంపుటి ఎవరిది?

జ. చాగంటి సోమయాజులు

32. బొండుమల్లెలు కథానిక ఎవరిది?

జ. చాగంటి సోమయాజులు

33. 'కుంకుడాకు,' 'పరబ్రహ్మ', 'కుక్కుటేశ్వరం', 'వాయులీలం' ఎవరి కథలు?

జ. చాగంటి సోమయాజులు

34. చావు, భయం, యజ్ఞం, కథానికలు ఎవరివి?

జ. కాళీపట్నం రామారావు

35. అత్తగారీ కథలును రచించిన కవయిత్రి ఎవరు?

జ. భానుమతీ రామకృష్ణ

36. 'ఊరభావి' కథా సంపుటి ఎవరిది?

జ. కొలకులూరి ఇనాక్

37. 'మావూరి మూచ్చట్లు' అనే కథల సంపుటి ఎవరిది?

జ. పి. యశోధారెడ్డి

38. 'రాజకీయ కథలు' ఎవరిది?

జ. ఓల్గా

39. 'పగడాలు' కథల సంపుటి ఎవరిది?

జ. ఆచంట శారదాదేవి